విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 13 ఫిబ్రవరి 2025 8 పేజీలు

కార్యకర్తలకు గాలం

- గతంలో ఆ ఇద్దరూ దూరం.. దూరం
- ఇప్పుడు చంద్రబాబు ఆపరేషన్... జగన్ 2.0
- అపనమ్మకంలో రెండు పార్టీల శ్రేణులు

ఒకరు ప్రజాక్షేత్రంలో పాదయాత్రలో అనేక నూతన హామీలతో రాష్ట్రంలో అధికారం చేపట్టి 2014 నుండి 2019 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగి 2024లో మళ్ళీ అధికారాన్ని దక్కించుకున్న సీనియర్ ముఖ్యమంత్రి.. ఇంకొకరు అదే ప్రజాక్షేత్రంలో సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజలను ఆకట్టుకుని నవరత్నాల హామీలను ఇచ్చి అధికారం చేపట్టి 2019 నుంచి 2024 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగిన వారు. ఈ ఇద్దరిదీ ప్రస్తుతం ఒకటే మాట. తామేదో పోగొట్టుకున్నది వెతుక్కునే ప్రయత్నం. కార్యకర్తల జపం చేస్తున్నారు. పరిపాలనలో తేడా ఉన్నా వీరిద్దరి నైజం ఒకటేనని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. వాస్తవానికి సామాన్య కార్యకర్తకు,పార్టీలో కష్టపడి పని చేసిన వారికి సరైన ప్రాధాన్యత ఇవ్వలేదన్న విషయం ఆ పార్టీలో ఎవరిని అడిగినా చెబుతారని విశ్లేషకులు అంటున్నారు. టిడిపికి వ్యతిరేకంగా బరిలో దిగి సంచలన మెజారిటీతో 151 మంది ఎమ్మెల్యేలతో అధికారం 2019లో చేపట్టిన జగన్ ముఖ్యమంత్రి పీఠం అధిరోహించగానే కార్యకర్తను గాలికి వదిలేసారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భవిష్యత్తు రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని కార్యకర్త లేకపోతే తమ మనుగడ లేదని ఇప్పుడు కార్యకర్తల జపం చేస్తున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.ఈ నేపథ్యంలో కార్యకర్తల ప్రసన్నం కోసం త్వరలో ఆ ఇద్దరూ ఆపరేషన్ లు ప్రారంభించనున్నారు.

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: చంద్రబాబు అధికారం చేపట్టిన సమయంలో ప్రధాన నాయకులను మినహా యించి కార్యకర్తలకు పట్టం కట్టిన సందర్భాలు ఏమీ లేవని ఎవరిని అడిగినా చెబుతారు. అవసరమైనప్పు డల్లా పార్టీలో ఉన్న వారిని చిన్నచూపు చూసి కొత్తగా పార్టీలో చేరిన వారిని అందలమెక్కించడంలో చంద్రబాబుది ప్రత్యేకమైన శైలి అని అంటున్నారు. ఈ క్రమంలో పదేళ్ల కాంగ్రెస్ పాలన అనంతరం 2014 నుండి 19 వరకు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు పాత పద్ధతినే అవలంబించారనే విమర్శలు ఉన్నాయి. చంద్రబాబులో సర్వత్ర మార్పులు కోరుకునే నాయకులు, కార్యకర్తలు 20204 లోనైనా తమ ఆశ నెరవేరుతుందో ఏమోనని ఎదురు చూశారు. కానీ ఆయనలో ఎటువంటి మార్పు రాలేదని పలువురు స్పష్టం చేస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు కష్టపడి పనిచేసిన సీనియర్ కార్యకర్తలు సీనియర్లుగానే మిగిలారు తప్ప వారికి పార్టీలో పదవు లలో అంతగా ప్రాధాన్యత దక్కలేదని పలువురు పెదవి విరుస్తున్నారు. 2019లో అధికారాన్ని చేపట్టిన జగన్ ఐదేళ్ల కాలంలో తాను ఏర్పాటు చేసుకున్న సలహా దారులు, మంత్రులతో మినహా ఎమ్మెల్యేలతో కూడా వారు కోరినప్పుడు మాట్లాడటానికి సమయం ఇచ్చేవారు కాదని అప్పట్లో ▶మిగతా 2లో..

'ఈ-శ్రమ్' పోర్టల్‌లో నమోదవ్వండి

కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో రవాణా, నిర్మాణం తదితర శ్రామిక రంగాల్లో పనిచేసే అసంఘటిత కార్మికులందరూ 'ఈ-శ్రమ్' పోర్టల్‌లో నమోదు పొందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రిక్షా, ఆటో, ట్యాక్సీ, లారీ వాహన రవాణా, ఇటుక బట్టీలు, కార్పెంటరీ, మిషనరీ, భవన నిర్మాణం తదితర రంగాల కార్మిక సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఈ రంగాల్లోని అసంఘటిత కార్మికులకు 'ఈ-శ్రమ్' పోర్టల్‌లో నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను జిల్లా కలెక్టర్ వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ

అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను 'ఈ-శ్రమ్' పోర్టల్‌లో రిజిస్టర్ చేయడం ద్వారా సామాజిక భద్రతతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న ▶మిగతా 4లో..

ఇండస్ట్రీస్ సక్రమంగా నిర్వహించాలి

క్యాయర్ క్లస్టర్ పరిశీలించిన కలెక్టర్ మహేష్ కుమార్

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రభుత్వ సబ్సిడీతో ఏర్పాటు చేసి, నిర్వహిస్తున్న ఇండస్ట్రీస్ అన్నింటిని ఆద్యంతం సక్రమంగా నడపాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. మండలంలోని చొప్పెల్లలో ఏర్పాటు చేసిన

కడియపులంక కోయర్ క్లస్టర్ ఇండస్ట్రీకి సంబంధించి స్థితిగతులను కాకినాడ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ పికెవి ప్రసాద్, ఇండస్ట్రీస్ ▶మిగతా 4లో..

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: జిల్లాలోని అసంఘటిత రంగ కార్మికుల ప్రయోజనాలు కాపాడేందుకు పెద్ద ఎత్తున ఈ-శ్రమ్ పోర్టల్‌లో కార్మికులను నమోదు చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఈ-శ్రమ్ పోర్టల్ లో కార్మికుల నమోదు, కార్మిక బోర్డు సభ్యత్వం నమోదు, భవన నిర్మాణాలపై ఒక శాతం సెస్ వివరాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అంశాలపై గూగుల్ మీట్ ద్వారా కార్మిక శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పథకం ముఖ్య ఉద్దేశ్యము, ప్రయోజనాలను ప్రతి కార్మికుడికి వివరించాలని సూచించారు. అసంఘటిత రంగ కార్మికులు, ఈఎస్ఐ, ఈపీఎఫ్ సభ్యత్వం లేనివారు, ఆదాయపు పన్ను పరిధిలోనికి రానివారు అర్హులని తెలిపారు. ఈ శ్రమ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ కొరకు ఎటువంటి రుసుము చెల్లించక్కర్లేదని, ఉచితంగా పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. సమీప కామన్ సర్వీస్ సెంటర్లు, పోస్ట్ ఆఫీసులు, గ్రామ వార్డు సచివాలయములలో నమోదు చేసుకోవచ్చన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల పనివారు, చిన్న సన్నకారు ▶మిగతా 2లో..

రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు

విశాలాంధ్ర - కాత్రేనికోన : కొత్త రేషన్ కార్డుల కోసం కొత్తగా కొలువుతీరిన కూటమి ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న అర్హులైన కుటుంబాలు ఎదురుతెన్నులు చూస్తున్నాయి. ఆరు నెలలైనా రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను ప్రభుత్వం ప్రకటించకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆవేదన చెందుతున్నాయి. ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ముడిపెట్టడంతో తాము అనేక ఇక్కట్లు పడుతున్నామని, బయట మార్కెట్లో రేషన్ కొనుగోలు చేయలేక ఆర్థికంగా బాధపడు తున్నామని వారు వాపోతున్నారు. రేషన్ కార్డులు లేక అర్హులైన అనేకమంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సైతం నెలవారీ పెన్షన్లు తీసుకోవ డానికి ఆటంకమై దుర్భర జీవితాలు గడుపు తున్నారు. ఒంటరిగా జీవనం గడిపే వారికి రేషన్ కార్డు ఇవ్వబోమని గత ప్రభుత్వం పెట్టిన నిరంకుశ నిబంధన ఆ వర్గాలకు శాపంగా మారిందనే చెప్పాలి. ఏడాదిగా రేషన్ కార్డులు మంజూరుకూడా నిలిచిపోయింది. దీంతో కొత్తగా వివాహమై ఉమ్మడి కుటుంబం నుండి విడిపోయి కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకుందామంటే గ్రామ, వార్డు సచివాలయాలలో ఎన్నికల ముందే ఆప్షన్ నిలిచి పోయింది. కనీసం పాత రేషన్ కార్డులు వేరే గ్రామానికి బదిలీలు, కుటుంబ సభ్యులు చేర్పులు, తొలగింపులు, పేర్లలో తప్పులు సరి చేసుకోవడం వంటి సేవలు కూడా నిలిపివేయడంతో ప్రజలు మీ సేవ కేంద్రాలు, సచివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారంటూ వారు ఆవేదనగా ప్రశ్నిస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు దేవుడెరుగు కనీసం పాత కార్డులలో చేర్పులు మార్పులు చేసుకోవడానికి అయినా ప్రభుత్వం ఆన్లైన్ సేవలను పునరుద్ధరించకపోవడం పట్ల సర్వత్ర నిరసన ▶మిగతా 4లో..

నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ విజయవంతం చేయాలి

పివో, ఏపివోల మొదటి విడత శిక్షణ

విశాలాంధ్ర-ఏలూరు: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను బాధ్యతగా స్వీకరించి నిష్పక్షపాతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఎమ్మెల్సీ పోలింగ్ అధికారులకు సూచించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో

ఈనెల 27వ తేదీన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నియోజకవర్గ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ఏలూరు జిల్లాకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించే పివో ,ఎపివో లకు మొదటి శిక్షణాతరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎన్నికల పరిశీలకు రాలు కె. సునీత, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి ▶మిగతా 4లో..

వేగం కన్నా ప్రాణం మిన్న

విశాలాంధ్ర-పోలవరం: జాతీయ రహదారులపై అతివేగంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేస్తూ చాలామంది ఈ మధ్యకాలంలో ప్రాణాలు కోల్పోయారని, ఎక్కువ శాతం హెల్మెట్ ధరించక

పోవడం వలనే ఇలా జరిగిందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగనాయకులు అన్నారు. బుధవారం పోలవరం పంచాయతీ ఆవరణలో జాతీయ భద్రత అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఆటో డ్రైవర్లు వెనుక భాగంలోని ప్రయాణికులను ఎక్కించుకోవాలని, ఎదుట సీట్లో డ్రైవర్ పక్కన కూర్చోబెట్టకూడదని, ఆటోలో ఎక్కువ ప్రయాణికులను ఎక్కించ కూడదని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని దీనివల్ల తమ ప్రాణాలకే ముప్పు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా పోలవరం మండలంలో ఈనెల 25 నుండి 27 వరకు శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఉత్సవాలు జరుగుతాయని ఆ ఉత్సవాలకు ఆటోలలో ఎక్కువ ప్రయాణికులు ఎక్కించకూడదని, అధిక సొమ్మును వసూలు చేయకూడదని చెప్పారు.ఆ మూడు రోజులు అధిక లోడుతో వెళు_న్న భారీ వాహనాలను వాహనాలను నిలుపుదల చేస్తామని రంగనాయకులు తెలిపారు.మరో ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు, ఓనర్లు ఉన్నారు.

బధిరుల క్రికెట్ అభినందనీయం

ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు

విశాలాంధ్ర -భీమవరం: డిఎన్నార్ కళాశాల గన్నాబత్తుల వారి క్రీడా మైదానంలో బధిరుల టీ20 క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమ య్యాయి. ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శరీరక దృఢత్వం కలుగుతుందన్నారు కార్యక్రమం ఏర్పాటు చేసిన చెరుకువాడ రంగ సాయి అసోసియేషన్ చెందిన వారిని అభినందించారు. బుధ, గురువారాల్లో వెస్ట్ గోదావరి జిల్లా స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ డెఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5వ రాష్ట్రస్థాయి మూగ చెముడు (బధిరులు) టీ20 క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీల ఏర్పాట్లు చేసినట్లు అసోసియేషన్ గౌరవాధ్యక్షులు రంగసాయి, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూపతిరాజు మురళీ కృష్ణంరాజు, సీహెచ్ తాతారావు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి 10 టీమ్ లు క్రీడాకారులు, నాలుగు జోన్ జట్లుగా పోటీల్లో తలబడుతున్నారని వారన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు చెనమల చంద్రశేఖర్, డిఎన్ఆర్ కాలేజ్ అసోసియేషన్ సభ్యులు రామకృష్ణంరాజు, రుద్ర రాజు బోసురాజు, దంతులూరి కోటేశ్వరరాజు, వెంకట రాజు, కారుమూరి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో విద్యుత్ సౌకర్యాలు

విశాలాంధ్ర - ఉంగుటూరు : మండలంలోని తల్లాపురం పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం శ్మశాన



వాటికలో విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ పసుపులేటి నరసింహారావు సమక్షంలో విద్యుత్ శాఖ సిబ్బంది శ్మశాన వాటికలో విద్యుత్ స్తంభాలు వేసి లైట్లు బిగించారు. పంచాయతీ, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నామినేషన్ల ఉపసంహరణ నిల్

విశాలాంధ్ర-ఏలూరు: తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల్లో బుధవారం ఎవరూ ఉపసంహరించు కోలేదు. ఫిబ్రవరి 3వ తేదీన ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కాగా, ఈనెల 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించారు. ఈ ఎన్నికలకు సంబంధించి 54 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా వివిధ కారణాలతో 11 మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. దీంతో ప్రస్తుతానికి 43 మంది అభ్యర్థులు ఎన్ని కల పోటీలో ఉన్నారు.నామినేషన్ల ఉపసంహార ణకు ఈనెల 13వ తేదీ గురువారం వరకు గడువుఉంది.

నిర్మూలించాలి

(1వ పేజీ తరువాయి)

రైతులు, వ్యవసాయ కూలీలు, ఉద్యానవనాల పనివారు, నర్సరీలు, పాడి పరిశ్రమ, ఉమ్మడి వ్యవసాయ దారులు, మత్స్యకారులు, భవన మరియు దాని అనుబంధ రంగాలలో పనిచేసేవారు, తాపీ, వడ్రంగం, రాళ్ళు కొట్టేపని, సెంట్రింగ్, రాడ్ బెండింగ్, ప్లంబింగ్, శానిటరీ, పెయింటర్, టైల్స్, ఎలక్ట్రీషియన్, వెల్డింగ్, ఇటుక సున్నం, బట్టీలు, రిగ్గర్లు, కాంక్రీట్ మిక్సర్, బావులు తవ్వడం/పూడిక తదితరులు, అప్పారెల్-టైలరింగ్, ఎంబ్రాయిడరీ, డ్రెస్ మేకర్స్, ఆటో మొబైల్, రవాణా రంగం- డ్రైవర్లు, హెల్పర్లు, చేతి వృత్తుల పరివారు, చేనేత, కమ్మరి, స్వర్ణకారులు, కుమ్మరి, క్షవరవృత్తి, బ్యూటీ పార్లర్లలో పనిచేసేవారు, చర్మకారులు, రజకులు, స్వయం ఉపాది- వీధి వ్యాపారులు, తోపుడు బండి వ్యాపారస్తులు, ఇంటి వద్దద వస్తువులు తయారీ, చిరువ్యాపారులు, కల్లుగీత, కళాకారులు, రిక్షా కార్మికులు, బీడీ కార్మికులు, చెత్త ఏరేవారు, సేవా రంగం పనివారు - ఇళ్ళల్లో పనిచేసే పాచి పనివారు, కొరియర్ బాయ్స్, ఇంటి వద్ద రోగులకు సేవలు అందించేవారు, కమీషన్ మీద వస్తువులు సరఫరా చేసేవారు నమోదుకు అర్హులని కలెక్టర్ తెలిపారు. ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.2 లక్షలు, పూర్తిగా రెండు కళ్ళు చూపు కోల్పోయిన లేదా పూర్తిగా రెండు కాళ్ళు కాని రెండు చేతులు కాని కోల్పోయిన లేదా ఒక చెయ్యి, ఒక కాలు పూర్తిగా కోల్పోయిన లేదా ఒక కంటి చూపుతో పాటు, ఒక కాలు గాని, ఒక చెయ్యి గాని కోల్పోయినట్లయితే రూ.2 లక్షలు, ఒక కంటి చూపు పూర్తిగా కోల్పోయిన లేదా ఏదో ఒక చెయ్యి గాని, కాలు గాని పూర్తిగా కోల్పోయినట్లయితే రూ. ఒక లక్ష పరిహారంను ఈ-శ్రమ్ పోర్టల్ నందు నమోదు చేసుకున్న కార్మికులకు మాత్రమే అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా కార్మికశాఖ అధికారి లక్ష్మీ, డిఆర్డిఏ పిడి యం.యస్. యన్.వేణుగోపాల్, డియల్డిఓ వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్ అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణశ్రీ, గృహ నిర్మాణ శాఖ పిడి వై.హరి హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు గాలం

(1వ పేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు బాధపడిన అంశాలు అనేకం ఉన్నాయి. కార్యకర్తలను గుర్తిస్తారని 2019 ఎన్నికలలో ముమ్మరంగా కృషిచేసిన పార్టీ శ్రేణులు వైసిపి హయాంలో తగిన గుర్తింపు రాక అంతర్ మదనంలో మునిగిపోయారు. అప్పుడు ఆయన కార్యకర్తలను పట్టించుకున్న పాపాన పోలేదు. అధికారం వచ్చేంత వరకే కార్యకర్త జపం చేసి ఆ తరువాత వారిని మరచిపోతున్న వారిలో తాజా... మాజీ ముఖ్యమంత్రి ఉన్నారనే గుసగుసలు వినపడుతున్నాయి.

జగన్ 2.0...

2019 నుంచి 2024 వరకు తనకు వచ్చిన ఎమ్మెల్యేల బలంతో అతి నమ్మకంలోకి వెళ్లిన జగన్ సొంత పార్టీ కార్యకర్తలను పూర్తిగా విస్మరించినట్లు వైసిపి శ్రేణులు ఆవేదన చెందు తున్నాయి.ఆ సమయంలో అప్పటి ప్రతిపక్షాన్ని తృణప్రాయంగా చూసినట్లే కార్యకర్తలను కూడా చూశారని విమర్శలు ఉన్నాయి. 2024 ఎన్నికలలో ఆయన కార్యకర్తలకు దూరం అవడంతో అధికారానికి కూడా దూరమయ్యారు.కేవలం 11 మంది ఎమ్మెల్యేలకే పరిమితమయ్యారు.కనువిప్పు కలిగిన జగన్ గతంలో తాను చేసిన పొరపాటును ఒప్పుకు న్నారు. కార్యకర్త బాట పట్టాలని కార్యక్రమాన్ని అమలు చేయడానికి సంసిద్ధులవుతున్నారు.

చంద్రబాబు సంస్కరణలు

2024లో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు పార్టీలో సంస్కరణలు తీసుకొస్తున్నామని చెబుతూ మూడుసార్లు పదవి నిర్వహించిన వారికి మరొక అవకాశం ఇచ్చి ఆ పదవులలో కొత్తవారిని తీసుకొస్తున్నామని చెబుతున్నారు. సీనియర్లకు ప్రాధాన్యత కల్పిస్తాం అంటున్నారు. ఈ విషయంపై జిల్లాలోని పార్టీ శ్రేణులు చంద్రబాబు మాటలకు అర్థాలు వేరులే అంటున్నారు. ఆయన ఇంతకాలం చేసిన దాని కంటే భిన్నంగా ఏమీ చేయబోరని, ఆయనలో మార్పు రాదని పలువురు విమర్శిస్తున్నారు

అప నమ్మకంలో ఇరు పార్టీలు

వైసిపి అధినేత జగన్, టిడిపి అధినేత చంద్రబాబు తాజాగా తీసుకున్న నిర్ణయాల పట్ల ఆ రెండు పార్టీల శ్రేణులు సరైన సంతృప్తిని వ్యక్తం చేయలేదని విమర్శలు ఉన్నాయి.వారిద్దరి తాజా నిర్ణయాల పట్ల రెండు పార్టీల కిందిస్థాయి కార్యకర్తలు అపనమ్మకంతో ఉన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ఆద్యంతం ఎమ్మెల్యేలపై పర్యవేక్షణ కోసం సమయం వెచ్చించారే తప్ప గ్రామీణ స్థాయి నాయకులు, కార్యకర్తలను ఏనాడు దగ్గరకు తీసుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2024 ఎన్నికలలో జిల్లాలో ఆ పార్టీకి మనుగడ లేకుండా పోయింది. మళ్లీ ఆయన పూర్వ వైభవం దిశగా పావులు కలిపి మీ వద్దకు వస్తున్నా... మీతో మాట్లాడతా... అంటూ చెబుతున్న మాటలపై వైసీపీ శ్రేణులు అంతగా నమ్మకం పెట్టుకోవడం లేదు. చంద్రబాబు టీడీపీలో సంస్కరణలు తెస్తానని చెబుతున్నారు. సీనియర్ కార్యకర్తలకు, సీనియర్లకు సముచిత స్థానాలు కల్పిస్తానని ఆశలు పెడుతున్నారు. ఆయన చెప్పిందే నిజమైతే జిల్లాలోని నియోజకవర్గాలలో పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు కష్టపడి పని చేసే నాయకులకు ఇప్పటివరకు ఏం ప్రాధాన్యత కల్పించారో చెప్పాలని కొందరు నిలదీస్తున్నారు. చంద్రబాబు ధోరణిలో మార్పు వచ్చేంతవరకు టిడిపి కార్యకర్తలకు భరోసా ఉండనే ఉండదని స్పష్టం చేస్తున్నారు.

ఈ క్రమంలో తాజా.. మాజీ ముఖ్యమంత్రుల ప్రయోగాలు ఏమాత్రం పనిచేస్తాయో..? కార్యకర్తలను ఎవరు ఆకట్టుకుంటారో..? వేచి చూద్దామని విశ్లేషకులు అంటున్నారు.

పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలం

విశాలాంధ్ర-పెంటపాడు : ఎన్డీఏ కూటమి బలపరిచిన ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు పసల వెంకటాచలం(కొండ) అన్నారు. మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో

భాగంగా స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తెదేపా ఇంచార్జ్ వలవల మల్లికార్జున రావు (బాబ్జి), భాజపా ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ ఆదేశాల మేరకు పెంటపాడు మండలం పడమర విప్పరు గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు గ్రామంలోని పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి కరపత్రాలను అందించి,కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో చినిమిల్లి సురేష్ (బాబీ), షీలా రామకృష్ణ, మడిచర్ల నాగేశ్వరరావు, గుర్రం స్వాములు, బుద్ధాల చిట్టయ్య, ఎర్ర నాని, మద్దినాల సత్యం తదితరులు పాల్గొన్నారు.

రైతులంతా తమ పేర్లను ఏపీఎఫ్ఆర్ సంఖ్యతో నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-ముదినేపల్లి : రైతులు ప్రభుత్వం నుండి పొందే ప్రతి పథకానికి ఏపీఎఫ్ఆర్ సంఖ్యతో నమోదు చేసుకోవాలని ఏడిఏ జి. వెంకటమణి రైతులకు సూచించారు. మండలంలోని సింగరాయ పాలెం, శ్రీహరిపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా

ఏవో వేణుమాధవ్ మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ , ఫోన్ నెంబర్ తో రైతులంతా రైతు సేవా కేంద్రంలో విఏఏలను కలుసుకొని ఈ ప్రక్రియను నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం క్షేత్ర సందర్శనలో మినుము పైరు పై ప్రస్తుతం తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు బోయిన విమలరామరాజు, పరసా విశ్వేశ్వరరావు ఎంపీటీసీ చొప్పర్ల సునీత, మత్స్యశాఖ సహాయకులు , రైతులు పాల్గొన్నారు.

రాజశేఖర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి పార్టీల తరపున పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను అత్యధిక ఓట్ల మెజారిటీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రు లందరు గెలిపించి రాజశేఖర్‌ను శాసన మండలికి పంపించాలని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి

గంగిరెడ్ల మేఘలాదేవి కోరారు. జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు అందరూ విజ్ఞతతో ఓటు వేయాలని నిరుద్యోగుల పట్ల గళమెత్తి వారి సమస్యలపై పోరాడే పేరాబత్తుల రాజశేఖర్‌కు ఒకటవ ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఆమె తెలిపారు.

ఆందోళన వద్దు అప్రమత్తంగా ఉండాలి

కోళ్లకు సోకుతున్న వైరస్ పై అధికారుల సూచనలు

విశాలాంధ్ర- లింగపాలెం : వైరస్ పై కోళ్లకు సోకుతున్న వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతలపూడి ఏరియా పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ లింగయ్య తెలిపారు. బర్డ్ ఫ్లూ వైరస్ ప్రబలుతుండటంతో అన్ని

జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. పెంపకపు దారులు, రైతులు, ప్రజలు వైరస్ పట్ల ఆందోళన చెందవలసిన అవసరం లేదని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ వెట్రి సెల్వి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ గోవిందరాజులు సూచనలతో పలు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. ఉష్ణోగ్రతలు 38డిగ్రీలు దాటితే వైరస్ వ్యాప్తి చెందదని తెలిపారు. ఉష్ణోగ్రతలు పెరుగుతుండటం వల్ల కొన్ని ప్రాంతాలలో వైరస్ సోకే ప్రమాదం తక్కువగా ఉందని అన్నారు. అయినప్పటికీ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండవలసిందేనని హెచ్చరించారు.కోడి మాంసం, గుడ్లను100 డిగ్రీలు ఉడికించాలని ఇలా ఉడికించడానికి 45 నిమిషాలకు సమయం పడుతుందని అన్నారు. వైరస్ నివారణకు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. చింతలపూడి ఏరియాలో గుడ్లు పెట్టే లేయర్స్ ఫారమ్స్ తక్కువగా ఉన్నాయని తెలిపారు. కోళ్లకు వైరస్ లక్షణాలు ఉంటే 9440290732, 8179299874 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రతగ ఉంచుకోవాలని సూచించారు. ఈయనతో పాటు లింగపాలెం పశు వైద్యాధికారి మహేష్ పలు ప్రాంతాలలోని కోళ్ల ఫారాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు.

డప్పు కళాకారులకు పెన్షన్ మంజూరు చేయాలి

విశాలాంధ్ర-ద్వారకా తిరుమల: ద్వారకా తిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో అర్హత ఉండి పెన్షన్స్ లేని వృద్ధాప్య, వితంతు, వికలాంగ, డప్పు కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గోలిమే బాల యేసు డిమాండ్ చేశారు.బుధవారం ద్వారకాతిరుమల ఎంపిడీవో

కార్యాలయం వద్ద పెన్షన్లు కోరుతూ సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపి సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం సమర్పించినట్లు బాల యేసు తెలిపారు. తిమ్మాపురం గ్రామంతో పాటు మండలంలో అనేక గ్రామాలలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, డప్పు కళాకారులకు చాలామందికి పెన్షన్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అర్హత ఉన్న వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం సిపిఐ శాఖా కార్యదర్శి యడ్లపల్లి రమేష్, సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు నల్లంటి మార్తమ్మ, పెండ్రి భూషణం, ఏపూరి గంగరాజు,నల్లంటి పెద్దిరాజు, జాలాది సత్తమ్మ, ఉండి మార్తమ్మ,షేక్ దుర్గాంబి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర- పెంటపాడు : పెంటపాడు డిగ్రీ కళాశాల సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నిడమర్రు మండలం అడవికొలను గ్రామానికి చెందిన నిమ్మల రాము (28) మోటార్ బైక్ పై తాడేపల్లిగూడెం నుండి తన స్వగ్రామమైన అడవికొలనుకు వెళుతుండగా పెంటపాడు డిగ్రీ కళాశాల సమీపంలో ఏపీ 16 టిబి 9509 నెంబర్ లారీ కి ముందుగా వెళ్తున్న ద్విచక్ర వాహనదారుని వాహనం పై నుండి బియ్యం బస్తా క్రిందకు పడిపోవడంతో అది గమనించిన లారీ డ్రైవర్ సడన్ గా బ్రేక్ వేయడంతో లారీ వెనకాలే ఏపీ 39 ఎస్‌వి 7963 ద్విచక్ర వాహనంపై వస్తున్న నిమ్మల రాము కూడా సడెన్ గా బ్రేక్ వేయడంతో వెనకాలే వస్తున్న మరొక లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే రాము మృతి చెందాడు. ఈ విషయంపై పెంటపాడు ఎస్సై కె.సిహెచ్.స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

కౌలు రైతు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-చింతలపూడి: కౌలు రైతులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి మూలధనం కౌలు రైతుల నుండి ఒక శాతం ప్రభుత్వం నుండి నాలుగు శాతం కలిపి ఈ మొత్తాన్ని బ్యాంకులకు చూపించి బ్యాంకు నుంచి కార్పొరేషన్ అప్పు తీసుకొని కౌలు రైతుల కార్పొరేషన్ నుండి కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని ఏపీ కౌలు రైతు సంఘం ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దొంత కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కౌలు రైతు సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం చింతలపూడి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణ, ఏపీ రైతు సంఘం అధ్యక్షులు పుల్లూరి సోమశేఖర్ మాట్లాడుతూ కౌలు రైతులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని దాని నుండి రుణాలు ఇవ్వాలని గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు పొందిన వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం సాగు చేస్తున్న భూమి దామాషాన్ని బట్టి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం 2 లక్షల వరకు హామీలేని పంట రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే రూ.20 వేల పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్కే కాలేషా, రైతు సంఘం నాయకులు చీకటి సత్యనారాయణ, తక్కెలపాటి ప్రసాదరావు, తాడిగడప మాణిక్యాలరావు,మావూరి ముత్తారెడ్డి, ఎస్కే మస్తాన్, పెనుమత్స రామకృష్ణంరాజు, చక్రపు బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతతోనే ప్రమాదాల నివారణ సాధ్యం

ఎస్పీ కిషోర్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : రహదారి భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలిగినప్పుడే ప్రమాదాలను నివారించడం సాధ్యపడుతుందని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివకిషోర్ స్పష్టం చేశారు. 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం ఏలూరులోని జిల్లా ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అన్ని దానాల్లో కంటే రక్తదానం ఎంతో గొప్పదనే విషయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణదానం చేసినట్లేనని, ఆపద సమయంలో రక్తం లేక ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారని వివరించారు. రక్తదానం చేయటం వలన ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తాన్ని దానం చేయవచ్చని, రక్తదానం చేయడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ మరింతగా అభివృద్ధి చెంది ఆరోగ్యవంతమైన జీవితం సాగించడానికి వీలు కలుగుతుందన్నారు. అతివేగం, నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని, ఫలితంగా ఆయా కుటుంబాలు దుఃఖానికి గురవుతున్నా యన్నారు. అందువల్ల గమ్యస్థానానికి చేరుకోవడానికి కొద్దిగా ఆలస్యమైనప్పటికీ నిదానంగా వాహనాన్ని నియంత్రణలో నడుపుకుంటూ

సురక్షిత ప్రయాణం గావించాలని ఎస్పీ కిషోర్ సూచించారు.

ఈ సందర్భంగా ఉప రవాణా శాఖ కార్యాలయంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటుగా ఏలూరు డిఎస్పి డి.శ్రావణ కుమార్, జిల్లా ఉప రవాణా కమిషనర్ ఎస్కె.కరీం, ఏలూరు ఆర్టీవో కృష్ణారావు, జంగారెడ్డిగూడెం ఆర్టీవో ఎండి మదీనా, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.భీమారావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు జమీర్, అజ్మీరా బద్దు, పి.నరేంద్ర బాబు, డి.ప్రజ్ఞ, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలపాటిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

విశాలాంధ్ర - కలిదిండి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కూటమి నాయకులు కోరారు. బుధవారం కలిదిండిలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న సీనియర్ నాయకుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఉమ్మడి కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయనున్నారని ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటిపై వేసి వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నున్న రమాదేవి, చిట్టూరి. రవీంద్ర, తట్టుగోళ్ళ, నాంచారయ్య, జాన్ రాజు, శ్రీను, ఏసు తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ రికవరీతో బాధితుల కళ్ళల్లో ఆనందం

-76 లక్షల విలువైన సెల్‌ఫోన్లు

ఫిర్యాదుదారులకు అందజేత : ఎస్పీ శివ కిషోర్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జిల్లాలో వివిధ కారణాల చేత సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు తిరిగి వాటిని రికవరి చేసి అందజేయడంతో బాధితుల ఆనందానికి అవధులు లేవు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 14 విడతలుగా మొత్తం రూ.4 నాలుగు

కోట్ల 6 లక్షల 39 వేల 684 రూపాయల విలువ కలిగిన 2398 సెల్ఫోన్‌లు రికవరి చేసి బాధితులకు అందజేసారు. ఇందులో భాగంగానే గత మూడు నెలల క్రితం చోరీకి గురైన వీటిలో 76 లక్షల 56 వేల రూపాయలు విలువ కలిగిన 638 సెల్ఫోన్లను రికవరి చేసారు. ఈ మేరకు బుధవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులకు ఎస్పీ శివకిషోర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులు తమ సెల్ఫోన్ కోల్పోయినప్పుడు వెంటనే పోలీసులు అందుబాటులో ఉంచిన టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా సిఇఈఆర్ ద్వారా సంబంధిత ఆధారాలతో ఫిర్యాదు చేయాలని సూచించారు. గత 3 నెలలుగా చోరీకి గురైన సెల్ఫోన్లను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్ జిల్లా, అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, విశాఖపట్నం, తూర్పు గోదావరి, విజయనగరం, విశాఖ, తెలంగాణ, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు తదితర ప్రాంతాల నుండి స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. సెల్ ఫోన్లు వేగవంతంగా రికవరి చేయడానికి సిసిఎస్ పోలీసుల ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సెల్ఫోన్ రికవరి చేసిన సిసిఎస్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులను ఎస్పీ కిషోర్ అభినందించి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పి ఎన్.సూర్య చంద్రరావు, ఏలూరు డిఎస్పి డి. శ్రావణ్ కుమార్, ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

14న విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు మండలం చేబ్రోలు సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు గొల్లగూడెం ఏఈ టి.వేణు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త 11 కెవి. లైన్ నిర్మాణం, మరమ్మత్తులు, చెట్ల కొమ్మలు తొలగించడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా వేణు కోరారు.

కానిస్టేబుల్ రామాంజనేయులుకు రివార్డు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు ఫిర్యాదులు చేసుకోగా దానిపై పోలీస్ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాన్ని నియమించడంతో 23 సెల్ ఫోన్లు రికవరీ చేసినందుకు గాను కానిస్టేబుల్ వి. రామాంజనేయులుకు ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ

కిషోర్ జిల్లా కేంద్రమైన ఏలూరులో రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సెల్ఫోన్ పోయిన వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేస్తే రికవరి చేసే అవకాశం వుంటుందని రామాంజనేయులు తెలిపారు. రివార్డు అందుకున్న కానిస్టేబుల్ రామాంజనేయులు ను ఎస్సై చంద్రశేఖర్ సిబ్బంది అభినందించారు.

వెట్టి చాకిరిని నిర్మూలించాలి

కలెక్టరు చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: జిల్లాలో వెట్టి చాకిరిని నిర్మూలించడం ద్వారా, ప్రతి ఒక్కరికి స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు.

బుధవారం జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వెట్టిచాకిరి నిర్మూలనపై గోడపత్రికను కలెక్టరు విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ వెట్టి చాకిరి నిర్మూలన చట్టం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో వెట్టిచాకిరి కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఇష్టమైన చోటుకి వెళ్ళే హక్కుని హరించడం, ఇష్టమైన పని చేసే స్వేచ్ఛను హరించడం, తదితర పనులు చట్టం పరిధిలోకి వస్తాయన్నారు. అనేక సందర్భాల్లో వెట్టిచాకిరి కార్మికులను అదుపులో ఉంచే క్రమంలో ఆ కార్మికులను భయపెట్టడానికి, బలవంతంగా పనిచేయించడం కోసం భావోద్వేగ, శారీరక హింసను యజమానులు ప్రయోగిస్తుం టారని అటువంటి వారిపై దృష్టి సారించాలన్నారు. కార్యక్ర మంలో జిల్లా కార్మిక శాఖ అధికారి డాక్టర్ ఆకన లక్ష్మి, డిఆర్డిఏ పిడి యం.యస్.యస్.వేణుగోపాల్, డియల్డివో వై.దోసిరెడ్డి, డ్వామా పి.డి డాక్టర్ కె.సి.హెచ్.అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణశ్రీ,గృహ నిర్మాణ శాఖ పిడి వై.హరి హరినాథ్, ఐసిడియస్ అధికారి బి.సుజాత రాణి, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 57 పెన్షన్లు వెరిఫికేషన్

విశాలాంధ్ర-టి నరసాపురం: మండలంలో 57 వికలాంగ పెన్షన్ లు వెరిఫికేషన్ చేస్తున్నట్లు ఎంపిడిఓ మణి కుమారి తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో

బుధవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్రమ పెన్షన్ లు గుర్తించి తొలగించే ప్రక్రియలో భాగంగా మండలంలోని 15 గ్రామ పంచాయతీల పరిధిలో 57 పెన్షన్ లు మూడు వైద్య బృందాలు వెరిఫికేషన్ చేయనున్నట్లు ఆమె తెలిపారు.

'రైతు రిజిస్ట్రీ'ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-వీరవాసరం: రైతులకు సంక్షేమ పథకాలు వర్తింపచేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్

కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మత్స్యపురిలో రైతు సేవా కేంద్రంను సందర్శించి ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను పరిశీలించారు. జవ్వాది విష్ణుమూర్తి, జవ్వాది నాగవేణి, అను ఇద్దరు రైతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ చేతులమీదుగా స్వయంగా రిజిస్ట్రేషన్ చేసి గుర్తింపు నెంబరును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కలిగిన రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసి ప్రతి రైతుకు 11 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్యను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆధార్ నెంబర్ లింక్ అయిన మొబైల్ నెంబరు, పట్టాదారు పాసుపుస్తకం తీసుకొని దగ్గరలోని రైతు సేవా కేంద్రానికి వెళ్తే ఆన్లైన్లో వివరాలను నమోదు చేసి ఆధార్ కార్డు తరహాలో 11 అంకెల విశిష్ట సంఖ్యను కేటాయిస్తారని తెలిపారు. అనంతరం ఈ-పంట నమోదు చేసిన వాటిలో కొన్ని సర్వే నెంబర్లను క్షేత్రస్థాయిలో జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్ శ్రీనివాస్, తహసీల్దార్ రామాంజనేయులు, మండల వ్యవసాయ అధికారి బిన్నీబాబు, గ్రామ సర్పంచ్ కె.శాంతి ప్రియ, రెవిన్యూ వ్యవసాయ శాఖ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీ క్యాంపస్‌ను సందర్శించిన డైరెక్టర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్

విశాలాంధ్ర- నూజివీడు : ఆర్జియుకెటి నూజివీడు క్యాంపస్‌ను డైరెక్టర్ ఆఫ్ కాలేజి ఎడ్యుకేషన్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా బుధవారం నాడు సందర్శించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ లో వున్న మెస్ హాల్స్, కిచెన్ ఏరియా, స్టోర్ రూమ్స్‌ను పరిశీలన చేసారు. అనంతరం ఫుడ్ కోర్ట్, స్టోర్ రూమ్ పరిశీలించి, అక్కడ ఉన్న విద్యార్థులను ఫుడ్ కోర్టులో లభ్యమయ్యే ఆహార పదార్థాలు, ధరలు, నాణ్యత, పరిమాణం గురించి అడిగి తెలుసు కున్నారు. తరువాత అకాడమిక్ బ్లాక్ లో వున్న తరగతి గదులను పరిశీలించి విద్యార్ధిని విద్యార్థులతో సంభాషించి వారి విద్య, ఆహారం, వసతి

అవసరతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్జియుకెటి నూజివీడు క్యాంపస్ ఉన్నత అధికారులతో సమావేశమై విద్యార్థుల అవశ్యకతలను వివరించి అవి ఎలా పరిష్కరించాలో సలహాలు సూచనలు ఇచ్చారు. ఆర్జియుకెటి రిజిస్ట్రార్, నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ప్రొ. అమరేంద్ర కుమార్ క్యాంపస్ లో చేస్తున్న అభివృద్ధి మరియు పునరుద్ధరణ కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమం లో ఆర్జియుకెటి నూజివీడు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. బి. లక్ష్మణ్, సిఎఒ బండి. ప్రసాద్, డీన్ అకాడెమిక్స్ డా. చిరంజీవి, క్యాంపస్ ఆర్థికాధికారి డా. శ్రీనాథ్, డిఎస్డబ్ల్యు బ్రహ్మా స్వాములు, డా. దుర్గ భవాని, చీఫ్ వార్డెన్ డా. లక్ష్మణ్ రావు, మెస్ ఇన్ ఛార్జ్ రాము, పిఆర్ఓ డా. రాజేష్, ఇతర ఉన్నతాధికారులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

పట్టిసం ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర - పోలవరం : ఈనెల 25 నుండి 27 వరకు జరుగు శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఉత్సవ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ బుధవారం పరిశీలించారు. ముందుగా వచ్చిన ఆయన భక్తులు పుణ్యక్షేత్రం చేరుకోవడానికి గోదావరి నది మధ్యలో ఇసుకతో డ్రెజింగ్ వేస్తున్న రోడ్డు మార్గాన్ని చూశారు. అనంతరం వీరేశ్వర స్వామి ఆలయంలోకి వచ్చిన భక్తులు వీలుగా వీరభద్రుడిని దర్శనం చేసుకునేలా బారికేడ్లను ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అదే సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నప్పటికీ పట్టిసం ఉత్సవాలకు 400 మంది పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆయన ప్రారంభోత్సవం చేశారు. పోలవరంలో నూతనంగా నిర్మించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఆయన చూశారు. డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ బాల సురేష్, ఎస్సై పవన్ కుమార్ ఉన్నారు.

ఉమ్మడి పశ్చిమలో ఇంటింటా న్యాయ సేవలు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఇంటింటా న్యాయ సేవలు అందించాలన్న దృక్పథంతో 64 ప్యానెల్ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. రత్న ప్రసాద్ చెప్పారు.

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎం.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంటింటా న్యాయ సేవలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 62 బృందాలను ఏర్పాటు చేయగా ఒక్కొక్క బృందంలో పానెల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు, మెడికల్ డిపార్ట్మెంట్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, అంగన్వాడీ టీచర్లు ఉంటారని వివరించారు.

రసాయన శాస్త్ర ప్రాముఖ్యత -ఉద్యోగ ఉపాధిపై అవగాహన

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం వారిచే బుధవారం బిఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థులకు అతిథి ఉపన్యాసం చేసినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథి ఉపన్యాసకులుగా లెఫ్టినెంట్ ఎం.వి.ప్రేమ్ సాగర్ రసాయన శాస్త్ర అధ్యాపకులు, డి.ఆర్.జి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తాడేపల్లిగూడెం పాల్గొన్నారు. వీరు "రసాయన శాస్త్ర ప్రాముఖ్యత, ఉద్యోగ ఉపాధి అవకాశాలు" అనే అంశంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి

కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉద్యోగ ఉపాధి అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.హెచ్.చైతన్య, అధ్యాపకులు శ్రీనివాసరావు, షేక్ మొయిన్ అన్సారీ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్వహించాలి (1వ పేజీ తరువాయి)

అసిస్టెంట్ డైరెక్టర్ పి.శివరాం ప్రసాద్‌లతో కలిసి బుధవారం ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. కోనసీమలో పీసు ఫ్యాక్టరీల పురోభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించి మంజూరు చేసిన కోయిర్ క్లస్టర్ ఇండస్ట్రీ ఏర్పాటుకు రూ.4.50 కోట్లు 90 శాతం సబ్సిడీతో మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ యూనిట్ వచ్చి దాదాపు రెండేళ్ళు గడిచిన ఇంతవరకు పూర్తి స్థాయిలో ప్రొడక్ట్ రాకపోవడంపై నిర్వాహకులను ఆయన ప్రశ్నించారు. దీనిపై నిర్వాహకులు మాట్లాడుతూ టెక్నికల్ సమస్యతో పూర్తి స్థాయిలో యూనిట్ నడపలేకపోయామని, సమస్యలు అధిగమించి పూర్తి స్థాయిలో నడుపుతామని వారు తెలిపారు. కోనసీమ జిల్లాలో మరిన్ని క్లస్టర్లు ఏర్పాటు చేసేందుకు తగినంత అనుభవం కోసం కేరళ రాష్ట్రానికి ఒక టీంను పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. కొబ్బరి డొక్క అధికంగా దొరికే కోనసీమలో పలు ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయడం ద్వారా పలువురు యువతకు ఉద్యోగ భృతి కల్పించినట్లు అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కెజె ప్రకాష్ బాబు, డిప్యూటీ తహ సీల్దార్ సుబ్బరాజు, హార్టికల్చర్ అధికారి కోటేశ్వరరావు, కోయిర్ బోర్డు ఆర్.రమేష్, పంచాయతీ కార్యదర్శి ఎం.వెంకట రెడ్డి, వీఆర్వోలు, వివిధ శాఖల సిబ్బంది, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

1వ పేజీ తరువాయి)

శిక్షణా తరగతులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు ఈనెల 27వ తేదీన ఉదయం గం.8నుండి సాయంత్రం గం.4వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల నియోజకవర్గ పట్టభద్రుల ఎన్నికలకు 3,14,984 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకుంటా రని తెలిపారు.ఏలూరు జిల్లా పరిధిలో 62 పోలింగ్ కేంద్రాల్లో 42,282 మంది ఓటర్లు కలిగియున్నా రని ఇందులో పురుషులు 24,704 మంది, మహిళలు 17,571 మంది, ట్రాన్స్ జెండర్లు 7 గురు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, జెడ్పి డిప్యూటీ సిఇఒ భీమేశ్వర్, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ముక్కంటి, పివో, ఏపివోలు తదితరులు పాల్గొన్నారు.

నమోదవ్వండి (1వ పేజీ తరువాయి)

వివిధ కార్మిక సంక్షేమ పథకాలు పొందేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ-శ్రమ్ పోర్టల్ నమోదైన ప్రతీ కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉచితంగా పొందవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సుమారు 6 లక్షల మంది కార్మికులు అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్నారని, వీరందరూ ఈ- శ్రమ్ పోర్టల్‌లో రిజిస్టర్ అయ్యేవిధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. 'ఈ-శ్రమ్' పోర్టల్ నమోదుకు అవసరమైన సమాచారంతో దగ్గరలో గ్రామ/ వార్డు సచివాలయాలు, కామన్ సర్వీస్ సెంటర్లలో ఉచితంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. 'ఈ-శ్రమ్' పోర్టల్ నమోదు ప్రాముఖ్యతపై సంబంధిత శాఖల అధికారులు, ఆయా యూనియన్ నాయకులకు అవగాహన కలిగించి, మార్చి 31లోగా నమోదు చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు. సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ బులిరాణి, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె సత్యవతి, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, చేనేత శాఖ ఏడీ పెద్దిరాజు, జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం కృష్ణ కుమారి, అసిస్టెంట్ టూరిజం అధికారి వి త్రిమూర్తులు, బీ రిక్షా, ఆటో, ట్యాక్సీ, ట్రిక్స్, లారీ, కార్పెంటర్లు, భవన నిర్మాణ కార్మిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎదురుచూపులు (1వ పేజీ తరువాయి)

వ్యక్తం అవుతోంది. ప్రభుత్వం అనర్హులు నెపంతో అర్హులైన వారి రేషన్ కార్డులు కూడా తొలగిస్తారేమోనని భయం కూడా ప్రజలను వెంటాడుతోంది. దీనికి తోడు కొత్త కార్డులు మంజూరు జాప్యం వారిని మరింత కుంగతీస్తోంది. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఫోటోతో జారీ అయిన రేషన్ కార్డులు రంగుతో పాటు ప్రస్తుతం మారుస్తారని తెలుస్తోంది. గత టిడిపి ప్రభుత్వ పాలనలో కొత్త రేషన్ కార్డులు పొందాలన్నా, వాటిలో చేర్పులు మార్పులు చేసుకోవాలన్నా మీ సేవ కేంద్రాల్లో సునాయాసంగా పనులు పూర్తయ్యేవని, నేడు జగన్ సచివాలయాలు పుణ్యమా అంటూ రేషన్ కార్డులకు లేనిపోని నిబంధనలు పెట్టి నానా ఇక్కట్లు పాలు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇందుకు తోడు జగన్ ప్రభుత్వం సచివాలయాలను కాపాడుకోవడానికి సివిల్ సప్లై డిపార్ట్మెంట్ నుండి రేషన్ కార్డు సర్వీసులను మీ సేవ కేంద్రాల నుంచి ఏకపక్షంగా తొలగించి తన నైజాన్ని చాటుకోవడమే కాకుండా ప్రజలకు అనేక కష్టాలు తెచ్చిపెట్టిందని వారు విమర్శిస్తున్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ ప్రక్రియ, చేర్పులు మార్పులు వంటి పనులకు నిబంధనలు సడలించి సజావుగా సాగేలా మీ సేవ కేంద్రాలు, గ్రామ సచివాలయాలు ద్వారా వేగంగా అందించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

- పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్య ఓటు
- రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి

విశాలాంధ్ర - సీతానగరం : ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కి తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలనీ రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించి పట్టభద్రులను కలిసి ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరబత్తుల రాజశేఖర్‌కి తొలి ప్రాధాన్యత ఓటు వేసి ఆయనని అఖండ మెజారిటీతో విజయంతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందర్నీ కలుపుకొని పోయే మంచి వ్యక్తి రాజశేఖర్ అని,అందుకే ఆయనకు పోటీలో నిలబడేందుకు అవకాశం లభించిందని తెలిపారు. రాజనగరం నియో జకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పరిశీలకులు ఎంవివి ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు ఆశిష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రగతి ఇంజనీరింగ్‌లో ముగిసిన వర్క్ షాప్

విశాలాంధ్ర - గండేపల్లి : ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషీన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి 12 వరకు "డేటా ఫ్లో మాస్టీ రిట్రీవల్ ఇన్సెర్షన్ బెస్ట్ ప్రాక్టీసెస్" అను అంశము పై విద్యార్థినీ, విద్యార్థులకు మూడు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహించామని, దీనికి ముఖ్య అతిధులుగా బ్రెయినోవిజన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అకాడమీ నుండి నారాయణ స్వామి, డి ఓబులయ్య మరియు కె కిరణ్ విచ్చేశారని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియచేసారు. ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ డా జి నరేష్ మాట్లాడుతూ, విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఆత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమను తాము మెరుగు పరచుకుంటూ, నూతన సాంకేతిక ఒరవడిని అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషీన్ లెర్నింగ్ విభాగాధిపతి డా ఎ రాధా కృష్ణ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో బిటెక్ మొదటి సంవత్సరం నుండి 111కి పైగా విద్యార్థులు పాల్గొన్నారని తెలిజేస్తూ, ఇటువంటి వర్క్ షాప్ నిర్వహించుకోవడానికి తమకు అవకాశం కల్పించిన ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముఖ్య అతిథికి తమ అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి ఫ్యాకల్టి కోఆర్డినేటర్‌గా ఎల్ యమున మరియు జివి రాజేశ్వరి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎంవి హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డా కె సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా జి నరేష్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుండలేశ్వరంలో అఖండ అన్న సమారాధన



విశాలాంధ్ర - కాట్రేనికోన : దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కుండలేశ్వర స్వామి ఆలయం వద్ద బుధవారం అఖండ అన్న సమారాధన నిర్వహించారు. స్థానిక ఎంపీటీసీ అక్కల శ్రీధర్ ఆర్థిక సహాయంతో శ్రీ పార్వతి సమేత కుండలేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ప్రతి ఏటా అఖండ అన్న సమా రాధన ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కాళ్లకూరి కామేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేసి ప్రసాదాలు స్వీకరించారు.

శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి : ఎమ్మెల్యే దేవ

విశాలాంధ్ర - రాజోలు : గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్ సూచించారు. బుధవారం రాజోలు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కేతా శ్రీనివాస్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సమస్యలపై అధి కారులు ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే చర్చిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకం ఆధ్వర్యంలో ఉపాధి కూలీ లకు జాబ్ కార్డులు అదించాలన్నారు. డిజైన్స్, పంట కాలువ పక్కన పేరుకుపోయిన ఆక్రమణలు తొలగిం చేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని సూచిం చారు. అలాగే రెవెన్యూ అధికారులు గ్రామంలోని రెవె న్యూ, రైతు వారి పంట బోధన గుర్తించి వాటిలో పూడికతీత పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని తహశీల్దార్ ప్రసాద్‌ను కోరారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో పేరుకుపోయిన విద్యుత్ సమస్యలను పరిష్కరించి నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫా ర్మర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, జెడ్పిటిసి మట్ట శైలజ, వైస్ ఎం పీపీలు పాలమూరు శ్యాంబాబు, ఆనందరాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మన ఆరోగ్యం మన బాధ్యత

- దేశ ఖ్యాతినీ నలుదిశలు చాటడమే లక్ష్యం
- నారి శక్తి చాటుతున్న సోని చౌరసియా
- కాశీ టు కాశీ స్కేటింగ్ యాత్ర

విశాలాంధ్ర - రాజానగరం : మన ఆరోగ్యం మన బాధ్యతనీ, ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యం, ఆయుష్షు ఇనుమడిస్తాయనీ బేటీ బచావో బేటీ పఢావో బ్రాండ్ అంబాసిడర్ సోని చౌరసియా అన్నారు. భారత దేశంలో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే దృఢ సంకల్పంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి పట్టణానికి చెందిన సోని చౌరసియా అనే మహిళ వారణాసిలోని క్రీడాకళా భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఆమె గురువు రాజేష్ డోగ్రా నిరంతర మద్దతుతో, 'ఆరోగ్య భారత్ రోలర్ స్కేటింగ్ యాత్ర'ను జనవరి 20వ తేదీన కాశిలో ప్రారంభించారు. ఈ యాత్ర కాశీ నగరంలో ప్రారంభమై 20 రాష్ట్రాలు,500 నగరాలు, 10,000 గ్రామాలు మీదుగా 10,550 కిలో మీటర్లు దూరం తన స్కేటింగ్ ద్వారా ప్రయాణించి మే 12వ తేదీన తిరిగి కాశీ లో ముగు స్తుంది. ఈ నేపథ్యంలో సోని చౌర సియా చేపట్టిన స్కేటింగ్ యాత్ర మండలంలోని దివాన్ చెరువు గ్రామం వద్దకు బుధవారం చేరుకొంది. ఈ సందర్భంగా విశాలాంధ్రతో సోని చౌరసియా మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని, కీర్తి ప్రతిష్టలను, ఖ్యాతినీ నలుదిశలు చాటిచెప్పడంతో పాటు ప్రతి ఒక్కరికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడమే తమ స్కేటింగ్ యాత్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు. యువత ప్రతిఒక్కరు తమలో దేశభక్తినీ, స్ఫూర్తిని నింపుకోవాలి

కోరారు. విద్య, భద్రత, సమానత్వం గురించి, ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా నారి శక్తి మరోసారి చాటుతున్న సోని చౌరసియా అంటూ ఆమె ధైర్య సాహసాలను స్థానికులు కొనియాడారు. అలాగే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట డాక్టర్ సచిన్ రోహిల్లా, రాజేష్ డోగ్రా, కార్తికేయ చౌరసియ, సాక్షి డాపే, అమిత్ మిశ్రా, విశ్వ హిందూ పరిషత్తు మండల అధ్యక్షులు ఆర్ వి ఎస్ ఎస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం

విశాలాంధ్ర - కడియం : కడియం మండలంలోని కడియపులంక, మురమండ గ్రామాలలోని శ్రీ సాయినాథ హేమశ్రీ నర్సరీ యజమాని పాలూరి నాని ఆధ్వర్యంలో తెలంగాణ హరిత సాధకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ వేయి మొక్కలు నాటే కార్యక్రమాన్ని మొక్కను నాటి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ తెలంగాణలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముఖ్యంగా కరోనా సమయంలో కడియం నర్సరీలలో మొక్కలను కొనుగోలు చేసి ఈ ప్రాంత రైతులకు ఆర్థికంగా తోడ్పాటు అందించారని, అందుకు కృతజ్ఞతగా నర్సరీ రైతులు కెసిఆర్ ముందస్తు జన్మదిన వేడుకలను మొక్కలను నాటి ప్రారంభించడం చాలా అభినందనీయమని జోగినపల్లి సంతోష్ కుమార్ అన్నారు. ముందుగా విదేశాల నుండి దిగుమతి చేసుకున్న వివిధ రకాల ఖరీదైన మొక్కలను నర్సరీలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జోగనపల్లి మాట్లాడుతూ ఈ ఏడాది వేయి మొక్కలు నాటి నిర్వహించిన కార్యక్రమం వచ్చే ఏడాది లక్ష మొక్కలతో నిర్వహిస్తామని ప్రకటించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ ప్రాంత నర్సరీ రైతులకు కెసిఆర్ పై ఉన్న అభిమానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రవి, పాలూరి బుల్లబ్బాయి, నాగిరెడ్డి ఆదినారాయణ, గట్టి వెంకటేష్, గాధ గోవిందరాజు, తిరణాటి బాలాజీ, గొల్లపల్లి శ్రీనివాసు, బురుసు మాధవ్, చిలుకూరి నాని, పాఠం శెట్టి సతీష్ పలువురు నర్సరీ రైతులు పాల్గొన్నారు.

అప్పనపల్లిలో సాయి వీరభద్ర స్వామి సంబరం

విశాలాంధ్ర - మామిడికుదురు : అప్పనపల్లిలో తులా గోపాలకృష్ణ నాగ సూజ్యావతి దంపతుల ఆధ్వర్యంలో బుధవారం సాయి వీరభద్ర స్వామి సంబరం అత్యంత వైభవంగా జరిగింది. పల్లకిలో స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు సూలాలతో వీరనా ట్యం చేస్తూ వైనతేయ గోదావరి వరకు ఊరేగింపుగా వెళ్లారు. గోదావరిలో స్నానమాచరించి శమీ పూజ నిర్వహించారు. వైసీపీ సీనియర్ నాయకులు డిఎంఆర్ శేఖర్, నల్ల అజయ్, డాక్టర్ గంధం సాయి విశ్వనాధ్ తదితరులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయము వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు.

శ్రీ సంస్థాన సత్రంలో మధ్యాహ్నం భోజనం ప్రారంభం

విశాలాంధ్ర - పిఠాపురం : దూర ప్రాంత విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం ఏర్పాటు చేసే శ్రీ సంస్థాన సత్రంలో ప్రభుత్వ డిగ్రీ విద్యార్థులకు భోజన ప్రారంభం చేశారు. పిఠాపురం మహారాజా వారు ఏర్పాటు చేసిన ఈ శ్రీ సంస్థానంలో చదువుకునే విద్యార్థులకు ఆకలి తీరుస్తున్న ఈ మధ్యాహ్న భోజనం నేటి నుండి ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పిఠాపురం రాజావారి వారసులు రాజా రావు, రామ రత్నారావు, ఎండోమెంట్ అధికారులు పాల్గొన్నారు.

శివ కేశవుల విగ్రహాలు ఊరేగింపు

విశాలాంధ్ర - గండేపల్లి : శివ కేశవుల విగ్రహాలు బుధవారం ఇర్రిపాక గ్రామం నుండి ఊరేగింపుగా గండేపల్లి మండలం మురారి గ్రామానికి రావడంతో ఒక్కసారిగా సందడి వాతావరణం నెలకొంది. జగ్గంపేట శాసనసభ్యులు టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన జ్యోతుల నవీన్ లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో శివ కేశవుల విగ్రహాలు దర్శనం కోసం ప్రజలందరూ బ్రహ్మరథం పట్టారు. మేళతాళాలతో, వాయిద్యాలతో, బాణాసంచాలతో స్వామివారిని ఊరేగించారు. మండల అధ్యక్షులు పోతుల మోహన్ రావు, గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ దగ్గరుండి ప్రజలకు ప్రజలకు దర్శన భాగ్యం కల్పించారు. మురారి గ్రామం నుండి శివ కేశవుల విగ్రహాలు ఊరేగింపుగా బయలుదేరాయి. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాబోవు మహాశివరాత్రి పురస్కరించుకుని వైభవంగా స్వామి వారిని అలంకరణ చేయడం జరుగుతుందని నియోజ వర్గ ప్రజలందరూ ఇర్రిపాక వద్ద స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, బొల్లం రెడ్డి రామకృష్ణ చౌదరి, యలమాటి కాశి మారిశెట్టి భద్రం, గద్దె అబ్బన్న, భక్తులు పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర - రావుల పాలెం : రావులపాలెం గ్రామంలో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వ హించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీల్లో విజేతలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బహుమ తులు అందజేసి విజేతలను సత్యానందరావు అభినందించారు. అలాగే ఈ పోటీలు నిర్వహించిన సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులను ఎమ్మెల్యే సత్యానందరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, పడాల కొండారెడ్డి, చిన్న కెవి, సిద్దిరెడ్డి శ్రీను, కోట వెంకటేశ్వరరావు, వెలగల శ్రీనివాస్ రెడ్డి, నందం సత్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు మెర్లపాలెం విద్యార్థులు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : నెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ పల్లా శ్రీనివాస్ ఆధ్వర్యం లో మంగళవారం ఈతకోట జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నిర్వ హించిన జిల్లా స్థాయి ఎంపికలలో మెర్లపాలెం విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఆరుగురు విద్యార్థులు ఎంపిక చేశారు. జూనియర్ బాయ్స్ విభాగంలో ఎనిమిదో తరగతి చదువుతున్న పెద గోపు బాలసురేష్ అనిల్ కుమార్, అత్తిలి హర్షవర్ధన వెంకటరమణ, జూనియర్ గర్ల్స్ విభాగంలో 9వ తరగతి చదువుతున్న చింతల అనూష, రంకిరెడ్డి కళ్యాణి రేవతి, బొలిశెట్టి ఇందు, 8వ తరగతి చదువుతున్న తోట మహాలక్ష్మిలు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్ శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థులు రాష్ట్రస్థాయికి పోటీలకు ఎంపీ కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిర్ల శ్రీహరి, గ్రామ సర్పంచ్ మెర్ల శ్రీరామచంద్రమూర్తి, ఎస్ఎంసి చైర్మన్ పువ్వల లక్ష్మీనారాయణ నాగరాజు పాఠశాల ఉపాధ్యాయులు మరియు పలువురు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

మన్యంవారిపాలెం రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయించాలి : తుమ్మలపల్లి

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని మన్యంవారిపాలెం రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పంచాయతీ రాజ్ అధికారులను కోరారు. రాజాపూడి నుండి మన్యంవారిపాలెం వెళ్ళే రోడ్డును ఆయన బుధవారం జనసైనికులతో కలిసి పరిశీలించారు. ఈ రహదారి అధ్వానంగా తయారవడంతో కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్డు పనులు ప్రారంభించారు. అయితే పనులు ప్రారంభించి రెండు నెలలు గడుస్తున్నా పూర్తి చేయకపోవడంపై ఆయా గ్రామస్తులు ఈ విషయాన్ని రమేష్ దృష్టికి తీసుకు వచ్చారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా రాళ్లు పైకి లేవడంతో ఆ రహదారిపై ప్రయాణించడానికి నానా అవస్థలు పడుతున్నామని ఆయా గ్రామస్తులు రమేష్ ముందు వాపోయారు. దాంతో ఆ రోడ్డుని ఆయన పరిశీలించి పంచాయితీ రాజ్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. తక్షణమే ఈ రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గండికోట శ్రీను, మారోతి సూర్యచంద్రం, కానాటి శ్రీను, అప్పన్న, బొడ్డు అప్పలరాజు, మొగులు ఏసు, నెమ్మది నరసింహ మూర్తి, కంద్రపు ప్రసాద్, నక్క వెంకన్న, గొంతున రాంబాబు మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, రైతులు, పాల్గొన్నారు.

చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి కృషి

విశాలాంధ్ర - ఆలమూరు : చిన్న తరహా మధ్య పరిశ్రమల ప్రోత్సాహానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడు తుందని, అందులో భాగంగానే అర్హులైన చిరు వ్యాపారులకు రుణాలను అందించేందుకు ప్రణాళి కను సిద్ధం చేసిందని ఎంపీడీఓ ఏ రాజు అన్నారు. మండల కేంద్రమైన ఆలమూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి కె మోక్షాంజలి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో స్థానిక చిరు వ్యాపారులకు బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఎంఎంఎస్ ఎంఈ) ద్వారా అర్హులైన చిన్న తరహా పరిశ్రమ యజమానులకు రాయితీపై రూ.లక్ష నుంచి రూ. పదిలక్షల వరకూ రుణాలను అందిస్తుందన్నారు. గ్రామంలో పర్యటించి వ్యాపారులకు ఎంఎంఎస్ ఎంఈ పథకంపై సమగ్రంగా వివరించారు.

దోమల నివారణకు శానిటైజేషన్

విశాలాంధ్ర - అనపర్తి, పెదపూడి : దోమపోటుతో రోగాలు ప్రబలకుండా కరకుదురు గ్రామంలోని అన్ని డ్రైనేజీల్లో ఒకేసారి దోమల నివారణ మందు పిచికారి చేయించడం జరిగిందని ఇవోఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి తెలిపారు. బుధవారం పంచాయితీ కార్యదర్శి ప్రసన్నాంజనేయులు, పంచాయతీ విస్తరణాధికారి ఎంఎస్ఎన్ రెడ్డి ఆదేశాల మేరకు దోమల నివారణ చర్యలు చేపట్టారు.

గీత కార్మికుడికి డాక్టర్ చప్పిడి పరామర్శ

విశాలాంధ్ర - కాకినాడ : కరప మండలం కరప ఎర్రీ గ్రామంలో పింకీ శ్రీనివాసరావు అనే గీత కార్మికుడు సుమారు 45 సంవత్సరాల వయసు చెట్టుపై కల్లు గీస్తుండగానే గుండె పోటుతో చెట్టుపైనే మరణించడం జరిగింది. ఆ కుటుంబాన్ని శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పరామర్శించి ఓదార్చడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే గౌరవ పంతం నానాజీతో సంప్రదించి అలాగే రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబుతో కూడా సంప్రదించి తగు న్యాయం చేకూరుస్తామని డాక్టర్ చప్పిడి తెలిపారు.

మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దు

-ఏడి తాతయ్య

విశాలాంధ్ర - జగ్గంపేట : నియోజకవర్గ పరిధిలో బర్డ్ ఫ్లూ ఉందని కోళ్ళు చనిపోయాయని సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వార్తల్లో నిజం లేదని స్థానిక పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు తాతయ్య అన్నారు. బుధవారం ఆయన ఆసుపత్రిలో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాధి ఉన్నట్లు పశ్చిమ తూర్పుగోదావరి జిల్లాలో మాత్రమే అధి కారికంగా నిర్ధారించామని అన్నారు. కాకినాడ జిల్లాలో ఇప్పటివరకు ఎక్కడ నిర్ధారింపబడలేదన్నారు. ఇప్పటికే పశుసంవర్ధక శాఖలో పనిచేసే వైద్యులు, అధికారులు ఈ విషయంపై అప్రమత్తంగా ఉన్నారన్నారు. ఈ వ్యాధి పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పౌల్ట్రీ యజమానులకు, రైతులకు సూచించామని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి వివిధ మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో మండల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - ఆలమూరు : జనవరి నెలలో జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్ నందు మండల కేంద్రానికి చెందిన నెక్కంటి సతీష్ కుమారుడు నెక్కంటి సాకేత్ 99.99 పర్సంటేజ్ సాధించగా, మండలంలోని సంధిపూడి సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు కుమారుడు తోట మోహన్ నాగవీర వెంకటరాజు 99.77 పర్సెంటేజ్‌తో జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారు. దీంతో విద్యార్థులను మండల ప్రముఖులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్దిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు స్వామివారి వసంత మండపంలో కళ్యాణం, అష్టోత్తర పూజలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. చందన సరుపుడైన వెంకటేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఈ ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మి స్తున్న వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి గన్నవరం మండలం, వీరప నేనిగూడెం వాస్తవ్యులు బత్తుల నాగ శివ లిఖిత మరియు వారి కుటుంబ సభ్యులు రూ. 1,00,000/-లు అందజేశారు. వీరికి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ . కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు, సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు వర్మ స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కొంకాపల్లి హైస్కూల్‌కు ఆఫీస్ చైర్స్ వితరణ

విశాలాంధ్ర - అమలాపురం : జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్‌కు, కెనరా బ్యాంక్ మెయిన్ బ్రాంచ్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సి బిలిటీలో భాగంగా సుమారు 50 వేల రూపాయలు విలువ చేసే ఆఫీస్ చైర్స్‌ను వితరణగా ఇచ్చారు. కెనరా బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సందీప్ కృష్ణ, సీనియర్ మేనేజర్ కుమారస్వామి జె ఎన్ హై స్కూల్ కొంకాపల్లికి అందజేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే ఘన సత్యనారాయణ, వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో సీఎస్ఆర్ మా పాఠశాలకు అండగా నిలవాలని వారిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బివిఎన్ వెంకటేశ్వరరావు, పివియల్ఎన్ శ్రీరామ్, ప్రసాద్ వర్మ, పల్లాలమ్మ దేవి తదితరులు పాల్గొన్నారు.

బాలాత్రిపుర సుందరీదేవికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కొవ్వూరు : మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని గోష్పాద క్షేత్రం నందు వేంచేసియున్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత సుందరేశ్వర స్వామి వారి ఆలయం నందు బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మ వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు అమ్మవారిని గాజులతో అలంకరించి, సామూహిక సహస్ర కుంకుమార్చన, శ్రీ లలితా పారాయణం నిర్వహించారు. మాఘమాసం కావడంతో మహిళలు విశేషంగా పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని అమ్మవారి తీర్థ ప్రసాదములను స్వీకరించారు.

ఆరోపణలతో మూడోసారి గోడపత్రిక

మహిళలు ఇబ్బందులు పడుతున్న స్పందించని అధికారులు, నేతలు

విశాలాంధ్ర - పెదపూడి : పెదపూడి మండల మాజీ ఇంచార్జ్ ఏపిఎం ప్రస్తుత సీసీ చిన్నబాబుపై అవినీతి ఆరోపణలు చేస్తూ మూడవసారి గోడపత్రిక వెలిసింది. 2001 నుంచి భారీ ఎత్తున అవినీతికి పాల్పడమే కాకుండా పలువురు మహిళా సిబ్బంది లబ్ధిదారులతో కూడా సన్నిహిత సంబం ధాలు కలిగి ఉన్నాడని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బుధవారం వెలుగు కార్యాలయం, పెదపూడి ఎస్బిఐ వద్ద మూడోసారి గోడ పత్రిక వెల సింది. గతంలో కరకుదురు పంచాయతీ వద్ద, వెలుగు కార్యాలయం వద్ద పలు ఆరోపణలతో గోడపత్రులు వేసిన నేపథ్యంలో ఉన్నతాధికారులు తప్పనిసరి పరిస్థితుల్లో స్పందించి అతనిపై విచారణకు ఆదేశించారు. తదనంతరం అత నిని ఇన్చార్జి ఏపిఎం విధులనుంచి తొలగించి విచారణ సౌలభ్యం కోసం సీసీ గా నియమించారు. ఈ ప్రక్రియ జరిగి నెల కావస్తున్నా ఎటువంటి విచారణ జరగకపోవడంతో పాటు బాధితులపై కక్ష సాధింపుకు పాల్పడుతున్నాడంటూ మహిళలు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలో ఏ చిన్న సంఘటన జరిగిన తక్షణమే అధికారులు, నాయకులు కూడా తక్షణం స్పందిస్తారు. కానీ ఈ వ్యవహారం పై ఎవ్వరు కిమ్మనక పోవడంతోనే బాధితులు ఈ గోడ పత్రికల ద్వారా తమ గోడు వెళ్లబోసుకుంటున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. విచారణ చేపట్టి గోడ పత్రికల వ్యవహారానికి తెరదించితే బాగుంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

అఖండ మహాశౌర్య యాగం

విశాలాంధ్ర - కొవ్వూరు : సమస్త జీవరాశులకు ఆరోగ్యకరమైన జీవన ప్రకాశాన్ని అందించే ప్రత్యక్ష భగవంతుడు సూర్యనారాయణుడు అని సూర్యోపాసికులు విక్రమాదిత్య అన్నారు. కొవ్వూరు పట్టణంలోని శ్రీనివాసపురం గోదావరి నది తీరాన వేంచేసియున్న శ్రీ ప్రకృతి రమణ బ్రహ్మ మల్లికార్జున స్వామి వారి ఆల యంలో జరుగుతున్న అఖండ మహాశౌర్య యాగం బుధవారంతో ఘనంగా ముగిసింది వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మహా శౌర్య యాగం 14 రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకుని బుధవారం పూర్ణాహుతి నిర్వహించారు అనంతరం అన్నప్రసాద్ వితరణ నిర్వహిం చారు ఈ సందర్భంగా సూర్యోపాసికులు విక్రమాదిత్య మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి సూర్యారాధన ఎంతో ఉత్తమమని ఆరాధించిన భక్తులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుంద న్నారు. మాఘమాసంలో మహా సౌర యాగం కొవ్వూరు పట్టణంలో నిర్వహించడం కొవ్వూరు పరిసర ప్రాంత ప్రజలకు శుభయోగం అన్నారు . ఎంతో శుభకరమైన ముహూర్తంలో మహా సౌర యాగం నిర్వహించడం జరిగిందని నూట నలభై నాలుగు సంవత్సరముల తర్వాత వచ్చే ముహూర్తం బలంతో కొవ్వూరులో గోదావరి నది తీరాన మహాసౌర్యగం జరిపించుకోవడం శుభ పరిణామం అన్నారు సూర్య భగవానుడు ఆశీస్సులతో యాగం దివ్య శోభాయ మానంగా నిర్వహించడం జరిగిందని మహా సౌర యాగానికి సహకరించిన భక్తులకు నిర్వాహకులు అనపర్తి శివరామకృష్ణ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

వాట్సాప్ గవర్నెన్స్‌కు ప్రజల నుంచి మంచి స్పందన

వారం రోజుల్లోపే 2, 64, 555 లావాదేవీలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : వాట్సాప్ గవర్నెన్స్‌కు ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. ఫిబ్రవరి 4వ తేదీ నుంచి కేవలం వారం రోజుల్లోపే 2,64,555 లావాదేవీలు జరిగాయి. ఇందులో 41 శాతం (1,10,761) ఆర్థిక లావాదేవీలు, 43.1 శాతం (1,14,119) సమాచారం కొరకు ఉపయోగించారు. ఈ వారం రోజుల్లోనే వాట్సాప్ ద్వారా ప్రభుత్వ విభాగాలు, ఆయా సంస్థలు రూ.54.73 లక్షలు వసూలు అయ్యాయి. అత్యధికంగా విద్యాశాఖలో 82,938 ట్రాన్సాక్షన్లు జరిగాయి. వాట్సాప్‌లో 85 శాతం ట్రాన్సాక్షన్లు విజయవంతంగా పూర్తి అయ్యాయి. 35 శాతం సర్వర్ స్పీడు సమస్య కారణంగా విఫలమయ్యాయని ఆయా శాఖలు తమ సర్వరు స్పీడు పెంచుకోవాలని ఆర్టీజీఎస్ సీఈఓ కె దినేష్ కుమార్ కోరారు. రాబోయే రోజుల్లో ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా, సేవలన్నీ కూడా వాట్సాప్‌లోనే అందుబాటులో ఉండేలా చూడాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఈ దిశగా అన్ని శాఖలు తమ బ్యాక్ ఎండ్ మెకానిజంసమర్థంగా ఉండేలా చూసుకోవాలన్నారు. మంత్రులు, కార్యదర్శుల సదస్సులో వాట్సాప్ గవర్నెన్స్‌పై ఇచ్చిన ప్రజంటేషన్? పైన సీఎం మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేశారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో ప్రస్తుతం ఇస్తున్న సేవల సంఖ్య పెంచాలన్నారు. 161 సేవలిస్తున్నామని, రాబోయే 45 రోజుల్లో 500 సేవలు కల్పించే అవకాశాన్ని పరిశీలించాలని, అలాగే రాబోయే మూడు లేదా ఆరు నెలల్లో ప్రభుత్వానికి సంబంధించిన అన్ని సేవలు కూడా వాట్సాప్‌లోనే ప్రజలు పొందేలా యంత్రాంగం సన్నద్ధం కావాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రయాణీకులు ఆర్టీసీ బస్సు జీపీఎస్ ట్రాకింగ్ కూడా తమ వాట్సాప్‌లోనే చూసుకునే సదుపాయం కల్పించాలన్నారు.

వాట్సాప్ గవర్నెన్స్‌లోకి టీటీడీ సేవలను కూడా తీసుకువస్తామని చెప్పారు. ఇవే కాకుండా అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రైల్వే టికెట్లు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులు పొందే సదుపాయం కల్పిస్తామన్నారు. సినిమా టికెట్లు కూడా వాట్సాప్ ద్వారా పొందే సదుపాయం కల్పించే అంశం కూడా పరిశీలించాలన్నారు. కేవలం ఇవే కాకుండా ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయాన్ని కూడా ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే సేకరించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను మనం విస్తృతంగా అమలు చేస్తున్న ఈ తరుణంలో కొంతమంది కావాలని విమర్శల చేసేవారుంటారని, ఎక్కడా ఎలాంటి లోపాలకు తావివ్వకుండా ప్రతి శాఖ కూడా సైబర్ సెక్యూరిటీ పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఐటీ శాఖ దీనిపైన ప్రత్యేకంగా పనిచేయాలన్నారు. వాట్సాప్‌లో క్యూ ఆర్ కోడ్, లేదా పౌరుల ఆధార్ అథంటికేషన్ కోరే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై మండల స్థాయి విస్తృత సమావేశం

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్లరేవు మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం తాళ్లరేవు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తాళ్లరేవు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కట్టా త్రిమూర్తులు ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ముమ్మిడివరం శాసనసభ్యులు, రాష్ట్ర విప్ దాట్ల సుబ్బరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈనెల 27 జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ముమ్మిడివరం నియోజకవర్గ మునకు చెందిన పేరా బత్తుల రాజశేఖరం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్నారు కావున టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసే కూటమి నాయకులు రాజశేఖర్ గెలుపునకు విశేష కృషి చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముమ్మిడివరం నియోజకవర్గం సమన్వయకర్త కాలా సతీబాబు విచ్చేసి గ్రాడ్యుయేషన్ వాటర్లను ఒకటికి రెండుసార్లు ప్రతి ఇంటికి వెళ్లి మన అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని తెలిపారు. తాళ్లరేవు మండలం పరిధిలో సుమారు 2600 మంది గ్రాడ్యుయేట్ వాటర్లు ఉన్నారని ప్రతి గ్రామంలోనూ ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లు 30 మందికి ఒక ఇన్చార్జి నియమించడం జరిగిందని ప్రతి ఇంచార్జ్ ఒకటికి రెండుసార్లు ప్రతి అభ్యర్థి వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించాలని, రాజశేఖర్ గెలుపునకు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పట్టం కట్టాలని తెలియజేశారు. ఈ సమావేశానికి తాళ్లరేవు మండల ప్రతి పంచాయతీకి చెందిన భూతేజంట్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, తాజా , మాజీ సర్పంచులు వీరితోపాటు టేకుమూడి లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు, వేగేశ్న భాస్కర్ రాజు, మందాల గంగ సూర్యనారాయణ, దూళిపూడి వెంకటరమణ (బాబి), జయలక్ష్మి, టిడిపి, జనసేన, బిజెపిలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

FEDBANK
FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71 ఎ, పోవై, పాస్పోలి, ముంబై-400087

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("ది యాక్ట్") & ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్" నిబంధనల కింద

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్‌ఫినా) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద నిబంధనల 3తో చదివే చట్టంలోని సెక్షన్ 13(12 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ నోటీసు అందిన తేదీనుంచి 60 రోజుల్లోగా సదరు నోటీసు(లు)లో పేర్కొన్నట్లుగా మొత్తం బకాయిని చెల్లించవలసిందిగా ఈ కింది రుణగ్రహీత(లు)కు పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత(లు) డిమాండు నోటీసు(ల)ను స్వీకరించకుండా తప్పించుకుంటున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు కాబట్టి నిబంధనల ప్రకారం గోడకు అతికించడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు అందజేత అమలు చేయబడుతున్నది. డిమాండు నోటీసు(ల)లోని అంశాలు ఈ క్రింద క్రింద సంగ్రహించబడ్డాయి:-

వ. నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు ఒకవేళ అయితే ఆస్తి హక్కుదారు	హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా ఆస్తుల వివరాలు	చట్టం లోని 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం బకాయి
1	రుణ ఖాతా నెం. **FEDRJHSTL0537697** **1. శ్రీ లంకలపల్లి రామకృష్ణ చౌదరి (రుణగ్రహీత, తనఖాదారు) తండ్రి లంకలపల్లి వెంకటరావు. 2) శ్రీమతి లంకలపల్లి లక్ష్మి (సహ-రుణగ్రహీత) భర్త లంకలపల్లి వెంకటరావు.** **అందరి చిరునామా:**డి.నం.-4-263, జొన్నాడ, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్-533233.	పాత తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, శ్రీ ఆలమూరు సబ్-రిజిస్ట్రీ, జొన్నాడ గ్రామ పంచాయతీ జొన్నాడ గ్రామం, ఆర్.ఎస్. నం. 341/1ఎ, డోర్ నెం. 4-263, అసెస్‌మెంట్ నెం. 1109, 1590 చదరపు గజాలు లేదా 132-93 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తుతో ఉన్న ఆర్‌సిసి డాబా భవనం మరియు ఆర్‌సిసి కిచెన్ షెడ్ మరియు స్థలం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: పంచాయతీ సిమెంట్ రోడ్-34 అ॥లు, పడమర: కోమలి శ్రీనుకు చెందిన ఎసిసి పెంకుల ఇల్లు-33-09 అ॥లు, ఉత్తరం: పంచాయతీ సిమెంట్ రోడ్, దక్షిణం: అనసూరి లక్ష్మికి చెందిన కాంపౌండ్ గోడ-42 అ॥లు.	**తేదీ: 30.01.2025** తేదీ: 29.01.2025 నాటికి లోన్ ఎకౌంట్ నం. **FEDRJHSTL0537697** లో రూ. 20,43,723/- (ఇరవై లక్షల నలభైమూడు వేల ఏడువందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) **ఎన్‌పీఏ తేదీ: 04-01-2025**

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు పరిపూర్ణమయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు దానితో పాటు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా సూచించడమైనది. **ఫెడ్‌ఫినా** హామీ ఉన్న రుణదాత అని మరియు రుణగ్రహీతలు (లు) పొందిన రుణ సదుపాయం స్థిరాస్తి/ఆస్తులు రుణగ్రహీత(లు) తనఖాగా ఉంచిన హామీగా పెట్టిన ఆస్తి(లు)పై హామీ ఉన్న రుణం అని రుణగ్రహీత(లు) గమనించవచ్చు. రుణగ్రహీత(లు) నిర్దీత గడువులోగా తమ బకాయిలను పూర్తి స్థాయిలో విడుదల చేయడంలో విఫలమైతే, సర్ఫేశీ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అన్ని హక్కులను వినియోగించుకోవడానికి **ఫెడ్‌ఫినా** కలిగి ఉంటుంది. విక్రయం ద్వారా లేదా చట్టం మరియు నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా బదిలీ చేయడానికి మరియు చెల్లింపును గ్రహించడానికి పరిమితం కాదు. ఫెడ్‌ఫినా అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తులు(ల)ను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తుల(ల) విక్రయం తర్వాత, ఫెడ్‌ఫినాకు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా **ఫెడ్‌ఫినా**కు ఉంది. ఈ పరిహారం **ఫెడ్‌ఫినా**కు ఏ ఇతర చట్టం కింద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సురక్షితమైన ఆస్తులను విడిపించుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి, రుణగ్రహీత(లు) **ఫెడ్‌ఫినా** యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా పెట్టిన ఆస్తి(లు)ని పరిష్కరించడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఇతరత్రా ఏదైనా పద్ధతుల ద్వారా హామీగా పెట్టిన ఆస్తి(ల)ని బదిలీ చేయడం నుండి నిరోధించబడింది / నిషేధించడమైనది. మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి దానిని పొందవచ్చును.

సం/- (అధీకృత అధికారి,

తేదీ : 13/02/2025, ప్రదేశము: తూర్పుగోదావరి

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

సీపీఐ శత వసంతాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రాజోలు : భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా రాజోలు నియోజకవర్గ వ్యాప్తంగా శతవసంతాల ఉత్సవాలను నిర్వహించాలని దిండి గ్రామంలో దేవ సురేషబాబు అధ్యక్షతన జరిగిన రాజోలు నియోజకవర్గ సిపిఐ కార్యవర్గ విస్తృత సమావేశం విజ్ఞప్తి చేసింది. సిపిఐ జిల్లా కార్యదర్శి సత్తిబాబు మాట్లాడుతూ ప్రాణ త్యాగాలతో పునీతమైన కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో ఎన్నోపోరాటాలు చేసి పేద, బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధికి, కార్మిక చట్టాలను సాధించిన ఘన చరిత్ర సీపీఐ పార్టీకి వున్నదని, భూ పోరాటాలు చేసి వేలాది ఎకరాలు పేదలకు పంచిందని, లక్షలాది ఇళ్ళస్థలాలు ఇప్పించిందని అన్నారు. ప్రస్తుత పాలకులు దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించి, కుల, మతాలుగా ప్రజలను విభజించి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. మాణిపూర్‌లో జరుగుతున్న మారణ హోమాన్ని నివారించాలని అన్నారు. భారత రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారని, ప్రజలందరూ లౌకిక రాజ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్లపట్టాలు ఇవ్వాలని, గృహనిర్మాణానికి రూ. 5లక్షల కేటాయించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సమావే శంలో సీపీఐ నాయకులు దేవ రాజేంద్రప్రసాద్, చెల్లుబోయిన తాతారావు, గెద్దం ప్రభాకర రావు, నల్లి బుజ్జిబాబు, దీపాటి గంగా చలం, మెడిచర్ల సత్యాన్నారాయణ, దొండపాటి చిట్టిరాజు, ఆకాన నాగేశ్వరరావు, డి భానోజీ, పుల్లెల ఆనంద్, సరెళ్ల శివ, బత్తుల రవిప్రసాద్, కటికదల శ్రీను, దేవ రాజ బాబు, పెదిరెడ్డి రామారావు, నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేదలకు అందని ద్రాక్షేనా...!

- మోదీ పాలనలో పెరిగిన అసమానతలు..
- సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పేదల అభివృద్ధి అందని ద్రాక్ష గానే మిగిలిందని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విమర్శించారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో సీపీఐ కార్యాలయం వద్ద మండల శాఖ విస్తృతస్థాయి సమావేశాన్ని సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు ఆధ్వర్యంలో రేల నంసింహరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, అంకెల గారడి బడ్జెట్‌తో దగా చేసిందని విమ ర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి, నిర్వాసితులకు నష్టపరిహారాన్ని తక్షణం అందజేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.72 నుండి 41.15కు ఎత్తు తగ్గిస్తే ప్రతి అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు విమర్శలు గుప్పించారని, నేడు అధికారం చేపట్టగానే 41.15కు తగ్గించి నిర్వాసితులకు తీరని ద్రోహం తలపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించడం వలన రిజర్వాయర్ గా మిగిలిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజె క్టు ఎత్తు తగ్గించి నిర్మాణం చేస్తే కూటమి నాయ కులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని విమ ర్శించారు. రాష్ట్ర విభజన హామీలు చట్టంలో పేర్కొన్న అంశాలకు నిధులు రాబట్టడంలో చంద్ర బాబు ఘోరంగా విఫలం చెందారని ధ్వజమెత్తారు. మోదీ అధికారం చేపట్టిన తర్వాత దేశంలో ఆర్థిక అస మానతలు తీవ్రతరం అవుతున్నాయని ఆందో ళన వ్యక్తం చేశారు. మోదీ గత ఎన్నికల సందర్భంగా తన అధికారంలోకి వస్తే నిత్యావసర ధరలు అదుపులోకి తెస్తానని చెప్పి, విస్మరించారని, పెరిగిన ధరల భారంతో సామాన్య మానవుడు బ్రతకలేంటే కష్టతరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం మరో శ్రీలంకలా తయారువుతుం దని విమర్శించారు. కూటమి నాయకత్వంలో చంద్రబాబు గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నిరుపేద ప్రజలకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేసి, ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిపిఐ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాసభల వరకు సీపీఐ మండల కార్యదర్శిగా తాడిగడప ఆంజనేయరాజును నియమించారు. ఈ కార్యక్రమంలో కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు, దుగ్గిరాల నారాయణరావు,ఎర్రావుల గాంధీ,మట్ట రామకృష్ణ, వెలగల రామారావు, వాగు వెంకటరత్నం, లక్కు లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

సజావుగా పది పబ్లిక్ పరీక్షలు

- అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలి
- జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు

విశాలాంధ్ర - కాకినాడ : మార్చి 17 నుంచి ఏప్రిల్ 01 వరకు జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జిల్లాలో సజావుగా జరిగే లా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు అధికారులను ఆదేశించారు. బుధ వారం కలెక్టరేట్‌లో రెగ్యులర్ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలతో పాటు ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం పదోవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై డీఆర్వో జె వెంకట రావు, రెవెన్యూ, పాఠశాల విద్య, ఓపెన్ స్కూల్ సొసైటీ, పోస్టల్, జిల్లా పరిషత్, పోలీస్, ట్రెజరీ, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పంచాయతీ, మునిసిపల్ తదితర శాఖల అధికా రులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష కేం ద్రాలు, పరీక్ష పత్రాల స్టోరేజ్ పాయింట్లు, పోలీస్ బందోబస్తు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై ఈ సందర్భంగా ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి17 నుంచి ఏప్రిల్ 01వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాల్లో 28,963 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ప్రశ్నాపత్రాలు స్టోరేజ్ నిమిత్తం 25 పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా మార్చి 17 నుంచి 28 వరకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ఆధ్వర్యంలో నిర్వహించే పదోతరగతి (ఓపెన్ ఎస్ఎస్‌సీ) పరీక్షలు, మార్చి 03 నుంచి 15 వరకు ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని డీఆర్వో తెలిపారు. ఈ పరీక్షలలు అన్ని జిల్లాలో సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేం దుకు అవసరమని చర్యలు చేపట్టాలన్నారు. రెగ్యు లర్ పదో తరగతి పరీక్షలతో పాటు ఓపెన్ ఎస్ ఎస్‌సీ, ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం పూట నిర్వహించనున్నట్టు తెలిపారు. ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో 8873 మంది విద్యార్థులకు 50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసేమన్నారు. స్టోరేజ్ కేంద్రాల నుంచి పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గర నుంచి జవాబు పత్రాలను తిరిగి పోస్ట్ ఆఫీస్‌కు పంపేవరకు ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా ఫర్నిచర్, తాగు నీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, పరీక్ష అనంతరం తిరిగి ఇళ్లకు చేరుకునేలా ఏపీఎస్ఆర్ టీసీ సర్వీసులు నడపాలని సంబంధిత అధికారు లకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేప ట్టాలని వైద్య ఆరోగ్యం, పంచాయితీ శాఖల అధి కారులను ఆదేశించారు. 144 సెక్షన్ అమలు, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యల విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయ న అధికారు లకు సూచించారు. సమావేశంలో అడి షనల్ ఎస్పీ జేఎన్‌వీ భాస్కర రావు, జిల్లా విద్యా శాఖాధికారి పీ రమేష్, డిప్యూటీ జెడీపీ సీఈవో రామ్మోహన్, డీటీసీ కె శ్రీధర్, పోస్టల్ పీఆర్ఐపీ కె ప్రసాద్‌రావు, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వి రాజ శేఖర్, డీసీఈబీ సెక్రెటరీ ఎం వెంకటరావు, ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారిసాయివెంకట రమణ హాజరయ్యారు.

దేవస్థానం భూమిలో ఆక్వా చెరువులు

చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర - అమలాపురం : ఐ పోలవరం మండలం కొమరగిరి పంచాయతీ పరిధిలోని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానానికి చెందిన పంట భూములను ఆక్వా చెరువులుగా మార్చేస్తున్న వైనం. దేవస్థానం అధికారులు ప్రతి ఏటా వేలం పెట్టవలసిన భూమిని పంటకు పనికిరాని భూమిగా చూపిస్తూ ఆక్వా చెరువులకు అనుమతులు ఇచ్చారని చెబుతూ కొందరు లీజు దారులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక రెవిన్యూ అధికారులు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పలువురు కౌలు రైతులు మండి పడుతున్నారు. భూమి లేని అనేకమంది రైతులు దేవస్థానం భూములు వేలంపాటల ద్వారా పండించుకోవడానికి ఎదురుచూస్తున్నారని విశ్వసనీయంగా తెలిసింది. ఎండోమెంట్ అధికారులు చెరువులకు అనుమతులు మంజూరు చేసినట్లు చెప్తున్నారు తప్ప ఏ ఒక్కరు ఆర్డర్ కాపీని చూపించడం లేదు. అధికార పార్టీ అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా దేవస్థానం భూమిని చెరువులుగా మార్చడం పట్ల పలువురు రైతు సంఘాల నాయకులు, కౌలు సంఘాల నాయకులు అధికారులు తీరు పట్ల మండిపడుతున్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి కౌలు రైతుల చేతిలో వున్న కొమరగిరి మల్లేశ్వర స్వామి దేవస్థానం భూముల్లో జరుగుతున్న అక్రమ ఆక్వా చెరువుల తవ్వకం అడ్డుకోవాలని కోరుతున్నారు.

జేఈఈ మెయిన్స్‌లో తిరుమల విజయకేతనం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనవరి నెలలో నిర్వహించిన జేఈఈ మెయిన్ ఫలితాలలో రాజ మహేంద్రవరంలోని తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థి కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ జనరల్ ఈడబ్ల్యూఎస్ కోటాలో ఆల్ ఇండియా టాప్పర్గా నిలిచారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. కోడూరు యశ్వంత్ రాజా, కోటిపల్లి జశ్వంత్ సాత్విక్, శరత్ సంతోష్, ఆశిష్ సాయి శ్రీకర్ లు శాతం సాధించారని తెలిపారు. నవ్వులూరి అక్షిత్ సాయి, కే ప్రణీత్ 99.98 శాతం, 99.50 పైన 58 మంది, 99 శాతం పైన 108 మంది, 98 శాతం 199, 97% 295 మంది, 96%పై 387 మంది, 95% 480 మంది, 90 శాతం పైన 783 సాధించారని తెలిపారు. వెయ్యి మందికి పైన విద్యార్థులు తమ స్కోర్ లలో ఎన్ఐటి, ఐ.ఐ.ఐ.టీ. సీట్లు సాధించారని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అకాడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి శ్రీహరి తో కలిసి అభినందించారు.

వైభవంగా త్రిమూర్తుల స్వామి తీర్థమహోత్సవం

- స్వామి వారిని దర్శించుకున్న రుడా ఛైర్మన్

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని నరేంద్రపురం గ్రామంలో ఐదు రోజులు పాటు జరగనున్న శ్రీశ్రీశ్రీ త్రిమూర్తులు స్వామి వారి 78వ తీర్థ మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తీర్థమహోత్సవంలో భాగంగా ఐదు రోజుల పాటు జరగ నున్న వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, పౌరాణిక నాటకాలు,విద్యుత్ అలంకరణ, బాణసంచా కాల్పులను ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు. తీర్థ మహోత్సవం తొలి రోజును పురస్కరించుకుని పలువురు దాతలు ఏర్పాటు చేసిన అన్నదానంలో భక్తులు భారీగా హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రాజా నగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ తీర్థమహోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రుడా ఛైర్మన్ కు తొలుత ఆలయ కమిటీ సాదరంగా ఆహ్వానించి ఆయన్ని సత్కరించారు. ఈ సందర్భంగా రుడా ఛైర్మన్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నేతృత్వంలో చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కంటే కేశవరావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వంక మల్లిఖార్జున స్వామి (మల్లి బాబు),టీడీపీ మండల కన్వీనర్ బుద్దిగా అప్పారావు, పార్టీ అధికార ప్రతినిధి నూనె వెంకన్న, టీఎన్టీయుసి జిల్లా అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాస్, నాయకులు దేశాల శ్రీను, చిట్టిప్రోళ్ళ పద్దరాజు,సోషల్ మీడియా కన్వీనర్ సోదసాని త్రిమూర్తులు,పార్లమెంటు జెనరల్ సెక్రటరీ డాక్టర్ అట్రు రాజేష్, పెందుర్తి రాజా, నాయకులు పోకలు నర్సయ్య, పెద్దిశెట్టి నారాయణ స్వామి, మాజీ ఎంపీటీసీ నాతిపం జాన్, కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.